



హుస్నాబాద్‌టౌన్: బతుకమ్మ వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ , కొమురవెల్లి: గురువన్నపేటలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు

# బడిలో బతుకమ్మ వేడుక



దుబ్బాక టౌన్: ధర్మాజీపేట ఉన్నత పాఠశాలలో..

జిల్లా పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో ముందస్తుగా బతుకమ్మ సంబురాలు జరుపుకొన్నారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకైన బతుకమ్మను రంగురంగుల పూలతో పేర్చి ఒకచోట చేర్చి చప్పట్లతో చుట్టూ తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడుతూ ఆడిపాడారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా జరుపుకొన్నారు. బతుకమ్మ ఆటపాటలతో విద్యాసంస్థలు సందడిగా మారాయి. *- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, అక్టోబర్ 12*



మద్దూరు(ధూళిమిట్ట): రేబర్తిలో..



బెజ్జంకి: రేగులపల్లి ప్రభుత్వ పాఠశాలలో..



జగదేవ్‌పూర్: బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు



గజ్వేల్: ప్రజ్ఞాపూర్ ప్రాథమిక పాఠశాలలో..



గజ్వేల్అర్బన్: బతుకమ్మ ఆడుతున్న విద్యార్థులు



మర్కూక్: చేబర్తిలో బతుకమ్మ సంబురాలు



వర్గల్: తున్కిఖల్సాలో బతుకమ్మ సంబురాలు



కొండపాక(కుకునూరుపల్లి): కుకునూరుపల్లిలో..

## వీరబ్రహ్మేంద్రస్వామి బోధనలు అనుసరణీయం



కళాకారుడిని సత్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎన్‌సీ రాజమౌళి

గజ్వేల్ అర్బన్, అక్టోబర్ 12: శ్రీవిరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి బోధనలు ప్రజలంతా అనుసరించి ఉత్తమ జీవితాలను పొందాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సీ రాజమౌళి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ఆర్అండ్ఆర్ కాలనీ ఎర్రవల్లిలో విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో రెండు రోజులుగా రౌంర్ఘు కళాకారులతో నిర్వహిస్తున్న విశ్వకర్మ మూలసక్తంభ చరిత్ర బ్రహ్మంగారి కాలజ్ఞానం, కథ కాలక్షేప కార్యక్రమానికి హాజరయ్యారు. రౌంర్ఘు కళాకారులను నగదు, శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో విశ్వకర్మల పాత్ర ఎంతో గొప్పదన్నారు. పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి రచించిన కాలజ్ఞానం ప్రపంచ ప్రసిద్ధి పొందిందన్నారు. వీరబ్రహ్మేంద్రస్వామి గొప్ప సంఘ సంస్కర్తగా, గురువుగా, విశ్వకర్మల దైవంగా ప్రసిద్ధి చెందారన్నారు. కార్యక్రమంలో ఎర్రవల్లి విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు గాంధారి లక్ష్మణాచారి, ఉపాధ్యక్షుడు కొక్కొండ కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్‌చారి, ప్రచార కార్యదర్శి బాణాల సత్యం, కోశాధికారి పిన్నోజి శ్రీనివాస్, నాయకులు రవీంద్రచారి, నర్సింహాచారి, చందు, యాదగిరి చారి, భైరయ్య, గజ్వేల్ సంఘం అధ్యక్షుడు గడియారం వెంకటాచారి, నాయకులు విఠలాచారి, లక్ష్మీనర్సింహాచారి, వెంకటేశంచారి, పల్లెపహడ్ మాజీ సర్పంచ్ శ్రీనివాసచారి, ఎర్రవల్లి, పల్లెపహడ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తో సుపరిపాలన

వర్గల్, అక్టోబర్ 12: ప్రజలకు అన్నిరకాల సేవలందించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి అమలు పరిచిందని వర్గల్ మండల సర్పంచ్‌లఫోరం అధ్యక్షురాలు ఎల్కంటి సంతోషావెంకటేశం తెలిపారు. తున్కిమక్త్యాల గ్రామంలో కొత్తగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనంతోపాటు ఇతర అభివృద్ధి పనులను నాయకులతో కలిసి పరిశీలించారు. జనాభా ధామాషా ప్రకారం నూతన గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేయడమే కాకుండా ఆయా గ్రామాల్లో ప్రభుత్వపరంగా చేపట్టాల్సిన మౌలికవసతుల కల్పనకు పెద్దఎత్తున నిధులు ఖర్చుచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. అనంతరం సర్పంచులఫోరం అధ్యక్షురాలిని బీఆర్ఎస్ నేతలు శాలువా కప్పి సన్మానించారు.



సంతోషావెంకటేశ్‌ను సన్మానిస్తున్న నాయకులు

# పశువైద్య శిబిరానికి స్పందన



పాడిరైతులకు గడ్డి విత్తనాలు పంపిణీ చేస్తున్న పశువైద్యులు

వర్గల్, అక్టోబర్ 12: మండలంలోని అనంతగిరిపల్లి గ్రామంలో గురువారం వర్గల్ పశువైద్యులు ఉచితవైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 18 పశువులకు గర్భ నిర్ధారణ పరీక్షలు, 4 పశువులకు కృత్రిమ గర్భాధారణ, 3 పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ, 18 పశవులకు సాధారణ రోగాలకు సంబంధించిన చికిత్స అందించారు. మరో 16 పశువులకు నట్టల నివారణ మందులు వేశారు. అనంతరం పాడిరైతులకు ఉచితంగా గడ్డి విత్తనాలను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సునీతారమణారెడ్డి, గోపాలమిత్ర భాస్కర్‌గౌడ్, ఆంజనేయులు, రాంబాబు, సురేశ్ పాల్గొన్నారు.

## నేషనల్ మెరిట్ స్కాలర్‌షిప్‌నకు విద్యార్థుల ఎంపిక

రాయపోల్, అక్టోబర్ 12: దౌల్తాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ఇద్దరు ఇంటర్ విద్యార్థులు నేషనల్ మెరిట్ స్కలర్‌షిప్‌నకు ఎంపికైనట్లు జూనియర్ కాళాశాల ప్రిన్సిపాల్ సురేశ్‌రెడ్డి గురువారం పేర్కొన్నారు. 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి ద్వితీయ సంవత్సరం విద్యార్థులు నేషనల్ మెరిట్ స్కాలర్ షిపునకు అర్హత సాధించారని పేర్కొన్నారు. ఎంపీసీ విభాగంలో అబ్రమైన అరవింద్(96 శాతం)మార్కులతో, బీపీసీ విభాగంగలో కారింగుల కావ్య(98 శాతం) మార్కులతో నేషనల్ మెరిట్ స్కాలర్‌షిపులకు ఎంపిక అయ్యారని తెలిపారు. వీరికి ఉన్నత విద్యభ్యాసంలో ప్రతి సంవత్సరం రూ.10 వేల స్కాలర్‌షిప్ వస్తుందని తెలిపారు. స్కాలర్‌షిప్‌నకు ఎంపికైన విద్యార్థులను అధ్యాపకులు అభినందించారు.

**మిరుదొడ్డి నుంచి ఐదుగురు..**

మిరుదొడ్డి, అక్టోబర్ 12: మిరుదొడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు 2023 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో ఉన్నత మార్కులు సాధించిన ఐదుగురు విద్యార్థులు జాతీయ ఉపకార వేతనానికి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్ గురువారం ప్రకటనలో తెలిపారు. ఉపకార వేతనానికి ఎంపికైన విద్యార్థులు కె.శృతి 982/1000, టీ.అనిత 956/1000, బీ.వంశీకృష్ణ 951/1000, డీ.దీపిక 943/1000, డీ.మహేశ్ 940/1000 మార్కులను సాధించి కేంద్ర విద్యా శాఖ ప్రతి ఏటా అందించే జాతీయ ఉపకార వేతనాలకు ఎంపికయ్యారని పేర్కొన్నారు. ఐదుగురు విద్యార్థులకు డిగ్రీ స్థాయిలో 3 సంవత్సరాల వరకు, పీజీలో రెండేండ్లపాటు ఏటా రూ.10 వేల చొప్పున ఉపకార వేతనాలను అందుకుంటారని తెలిపారు.విద్యార్థులను అధ్యాపకులు, మండల ప్రజలు అభినందించారు.

## నేటి నుంచి జోనల్ స్థాయి క్రీడలు



క్రీడా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న డీఐఈవో నిర్మల

మిరుదొడ్డి, అక్టోబర్ 12: క్రీడలు విద్యార్థులకు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని మెదక్ రీజియన్ కోఆర్డినేటర్ (డీఐఈవో) నిర్మల అన్నారు. ఈ నెల 13వ తేదీ నుంచి 16వరకు అల్వాల-చెప్యాల గ్రామాల శివారులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం 9వ జోనల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించనున్నది. ఈ సందర్భంగా గురువారం అల్వాల-చెప్యాల గ్రామాల శివారులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలను డీఐఈవో సందర్శించి క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం డీఐఈవో మాట్లాడుతూ సిద్దిపేట, కామారెడ్డి జిల్లాలకు చెందిన 12 గురుకుల పాఠశాలలకు చెందిన 1,020 మంది విద్యార్థులు 9వ జోనల్ క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు. అండర్ 14, 17, 19 విభాగాల్లో కబడ్డీ, వాలీబాల్, టెన్నికాయిట్, క్యారమ్స్, చెస్, హ్యాండ్‌బాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. క్రీడల్లో పాల్గొనే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ధనలక్ష్మి, సుజాత, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

జగదేవ్‌పూర్, అక్టోబర్ 12: మండలంలోని తీగుల్ గ్రామానికి చెందిన రాచకొండ మల్లయ్య అనారోగ్యంతో ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న మండల రజకసంఘం నాయకుడు, సంఘం గౌరవ అధ్యక్షుడు అక్కారం నర్సింలు ఆధ్వర్యంలో గురువారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేలు ఆర్థికసాయం అందించారు. సంఘం ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, కోశాధికారి బాల్‌నర్సయ్య, సభ్యులు సత్తయ్య, కిష్టయ్య, మైసయ్య, స్వామి, నాగరాజు, దశరత, అంజనేయులు, విజయ్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## బైకులు ఢీకొని నలుగురికి గాయాలు

వర్గల్, అక్టోబర్ 12: వర్గల్ మండల కేంద్రానికి సమీపంలో ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీకొనడంతో వాహనాలపై ప్రయాణిస్తున్నవారికి గాయాలయ్యాయని స్థానికులు తెలిపారు. గాయపడిన వారిని 108లో గజ్వేల్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. బాధితుల కుంటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై విజయ్‌భాస్కర్ తెలిపారు.